క్లుప్తంగా

వసతి గృహాన్ని పరిశీలించిన జడ్జి



వంట గదిని పరిశీలిస్తున్న సీనియర్ సివిల్ జడ్జి బాబునాయక్

అద్దంకి రూరల్: వసతిగృహాల పరిశుభ్రతతో పాటు, విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని సీనియర్ సివిల్ జడ్జి బాబు నాయక్ అన్నారు. గురువారం రాత్రి పట్టణంలోని రామ్‌నగర్‌లోని ఎస్సీ బాలుర వసతి గృహం–2ను ఆకస్మిక తనిఖీ చేశారు. వంటగది, భోజనశాల, బెడ్ రూమ్‌లు, టాయిలెట్స్‌ను పరిశీలించారు. వసతుల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఆహారం, పరిశుభ్రత గురించి వార్డెన్‌కు, సిబ్బందికి పలుసూచనలు చేశారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం చంద్రశేఖర్, పల్లెపోగు వీరాస్వామి, వార్డెన్, విద్యార్థులు పాల్గొన్నారు.

హోరుగా 'మా భవిష్యత్ నువ్వే జగనన్న'



ఇంటింటికి స్టిక్కర్లు అందజేస్తున్న నాయకులు

చీరాల టౌన్: రాష్ట్ర ప్రజల సంక్షేమం, రాష్ట్రాభివృద్ధికి సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అంకిత దీక్షతో రాష్ట్రాన్ని ముందంజలో నడిపిస్తున్న సీఎంకు అందరు అండగా నిలవాలని వైఎస్సార్ సీపీ నాయకులు సూచించారు. గురువారం మండలంలోని ఈపురుపాలెం గ్రామ పంచాయతీలోని పద్మనాభునిపేట, పురుగుల పేట, 40 ఇండ్ల కాలనీ తదితర ప్రాంతాల్లో ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కరణం వెంకటేష్ ఆదేశాలతో 'మా భవిష్యత్తు నువ్వే జగన్' కార్యక్రమాన్ని నిర్వహించారు. సచివాలయాల కన్వీనర్లు, వలంటీర్లు, నాయకులు ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అవలంబిస్తున్న సంక్షేమ పథకాలు వివరించి స్టిక్కర్లను అంటించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు మస్తాన్, శేషులు, వలంటీర్లు, సచివాలయాల కన్వీనర్లు, గృహ సారథులు పాల్గొన్నారు.

గ్రంథాలయానికి పుస్తకాలు బహూకరణ



దాతను సన్మానిస్తున్న సభ్యులు

అద్దంకి రూరల్: సృజన ఆధ్వర్యంలో మద్దిపాడుకు చెందిన విశ్రాంత లైబ్రేరియన్ గంగిశెట్టి నరసింహారావు అద్దంకి శాఖ లైబ్రేరియన్ సుగుణరావుకు రూ.10 వేలు విలువ చేసే 108 పుస్తకాలను గురువారం అందజేశారు. ఈ సందర్భంగా సృజన అధ్యక్షుడు గాడేపల్లి దివాకర దత్తు ఆయనను సన్మానించారు. భావితరాలను ఉపయోగపడే పుస్తకాలు అందించటం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి కె. అనిల కుమార సూరి, ఉబ్బా దేవపాలన, జ్యోతి చంద్రమౌళి, అద్దంకి లేవీ ప్రసాద్, షేక్ మహమ్మద్ రఫీ, తాళ్లూరి బాబూరావు పాల్గొన్నారు.

బీజేపీతో దేశ సమగ్రతకు ముప్పు




ప్రచారం నిర్వహిస్తున్న సీపీఎం నాయకులు

మార్టూరు: దేశ సమైక్యత, సమగ్రతలకు ముప్పుగా మారుతున్న కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని సాగనంపి దేశాన్ని కాపాడుకుందామని వామపక్ష పార్టీ నాయకులు అన్నారు. బీజేపీ వ్యతిరేక ప్రచార భేరి కార్యక్రమంలో భాగంగా మార్టూరులో గురువారం సాయంత్రం వీధుల వెంట ప్రచారం చేస్తూ వారు మాట్లాడారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు కే రామకోటేశ్వరరావు, మజుందార్, బత్తుల హనుమంతరావు, సూరిబాబు, గపూర్ తదితరులు పాల్గొన్నారు.

పల్స్ పోలియోపై అవగాహన

మార్టూరు: జాతీయ పల్స్‌పోలియో వారోత్సవాల్లో భాగంగా గురువారం మార్టూరు హర్షిణి విద్యాసంస్థల విద్యార్థులకు పోలియో వ్యాధి నివారణ చర్యలు గురించి అవగాహన కల్పించారు. మార్టూరు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో స్థానిక వీధుల వెంట పోలియోపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షుడు కొర్రపాటి ఖాజారావు, ఖాజా హుస్సేన్, తాళ్ళూరి సాంబశివరావు, ప్రిన్సిపాల్ గడ్డం ఆంజనేయులు, నిర్మల విద్యార్థులు పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు, రోటరీ ప్రతినిధులు

కొనుగోలు కేంద్రాలతో దళారులకు చెక్

● శనగ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఆమంచి



శనగల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న నియోజకవర్గ ఇన్‌చార్జి కృష్ణమోహన్

యద్దనపూడి: రైతులు పండించిన పంటలకు మద్దతు ధర కల్పించటంతో పాటు దళారి వ్యవస్థను రూపుమాపేందుకే ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆమంచి కృష్ణమోహన్ పేర్కొన్నారు. గురువారం మండలంలోని జాగర్లమూడి, పూనూరు, యద్దనపూడి గ్రామాల్లో పీఏసీఎస్ సొసైటీ ఆధ్వర్యంలో శనగల కొనుగోలు కేంద్రాలను ఆమంచి కృష్ణమోహన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమంచి మాట్లాడుతూ సీఎం జగన్ రైతు సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నారని, అందులో భాగంగానే రైతులు పండించిన ప్రతిపంటకు ప్రభుత్వమే మద్దతు ధర కల్పిస్తూ ఏపీ మార్క్‌ఫెడ్, నాఫెడ్ ఆధ్వర్యంలో పంట ఉత్పత్తులను కొనుగోలు చేసే విధంగా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. శనగ క్వింటాలుకు రూ.5335 మద్దతు ధర కల్పిస్తుందని, రైతులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా పూనూరులోని రైతులు మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేయాలని కోరారు. స్పందించిన ఆయన నాలుగురోజుల్లో మొక్కజొన్న కూడా కొనుగోలు చేసేలా ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ చుండి లక్ష్మినారాయణమ్మ, బాపట్ల పార్లమెంటరీ జిల్లా కార్యదర్శి తమ్మా అమ్మిరెడ్డి, సొసైటీ అధ్యక్షుడు పావులూరి శ్రీనివాసరావు, పెరవల్లి శ్రీనివాసరావు, సొసైటీ డైరెక్టర్లు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

నవరత్నాలతో ఇంటింటా సంతోషం



సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందిస్తున్న నియోజకవర్గ ఇన్‌చార్జి వెంకటేష్

● నియోజకవర్గ ఇన్‌చార్జి వెంకటేష్

చీరాల: సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సారథ్యంలో రాష్ట్రంలో నవరత్నాల పథకాలతో ఇంటింటా సంతోషాలు నింపారని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కరణం వెంకటేష్ పేర్కొన్నారు. గురువారం చీరాల మండలం బుర్లవారిపాలెం, పిట్టువారిపాలెం గ్రామ సచివాలయం పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. వార్డు సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయా, వాటిపై ప్రజల అభిప్రాయాన్ని తెలుసుకున్నారు. గ్రామాల్లో ప్రజలకు సమస్యలేమైనా ఉంటే వాటిని కూడా సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామన్నారు. వార్డులోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా ఆయా కుటుంబాలకు చేకూరిన లబ్ధిని వివరించి బుక్‌లెట్‌ను అందించారు. కార్యక్రమంలో ఎంపీడీవో నేతాజీ, ఏపీఎం సుబ్బారావు, మున్సిపల్ వైస్‌చైర్మన్ బొనిగల జైసన్‌బాబు, అర్బన్ ఫైనాన్స్ డైరెక్టర్ గవిని శ్రీనివాసరావు, బుర్ల సాంబశివరావు, వ్యవసాయ సలహామండలి సభ్యులు పులి వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ గవిని నారాయణ, బుర్ల మురళి, బోయిన స్వాములు, మల్లారపు యేసురత్నం, బుర్ల రాంబాబు, నర్రా బ్రహ్మయ్య, పిట్టు రాజు, గవిని వెంకటేశ్వరరావు, మచ్చా సువార్త, షేక్ మస్తాన్, బి.నాగరాజు, కట్టా గంగయ్య, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పథకాల అమలు జగనన్నకే సాధ్యం



లబ్ధిదారులకు నమస్కరిస్తున్న చైతన్య

బల్లికురవ: కుల, మత, పార్టీలకు అతీతంగా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించటం సీఎం జగనన్నకే సాధ్యమయిందని రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్, అద్దంకి వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య అన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గురువారం రాత్రి 5వరోజు కొనిదెన సచివాలయం పరిధిలో చైతన్య ఇంటింటికి తిరిగారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల లబ్ధిని బ్రోచర్ల ద్వారా వివరించారు. సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించటమే వైఎస్సార్ సీపీ ప్రభుత్వ ధ్యేయమన్నారు. కార్యక్రమంలో బాపట్ల జిల్లా రైతు అధ్యక్షుడు, మండల కన్వీనర్ చింతల పేరయ్య, ఎంపీపీ బడుగు శ్రీలక్ష్మీ, ఉపాధ్యక్షుడు ఐవీ సుబ్బారెడ్డి, కోఆప్షన్ సభ్యుడు షేక్ శ్రీనువలి, మాజీ జెడ్పీటీసీ తన్నీరు ఏడుకొండలు, స్థానిక నేతలు టి. విష్ణు, బుజ్జి ఆంజనేయులు, కుంచపు రాఘవరావు, ఎంపీడీవో సీహెచ్ కృష్ణ, ఈవోఆర్డీ జీ. సీతా మహాలక్ష్మీ, అధికారులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

30న వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన ఉత్సవాలు

యద్దనపూడి: మండలంలోని గన్నవరం–మార్టూరు దండుదారి మధ్యన వేంచేసి ఉన్న శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి ఆరాధన మహోత్సవం ఈ నెల 30వ తేదీ ఆదివారం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు మంగళగిరి కమలాచారి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం స్వామివారికి సుప్రభాతం, అభిషేకాలు, కుంకుమార్చనలు, భజన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. 11 గంటల నుంచి అన్నదాన కార్యక్రమం ఉంటుందని, పరిసర గ్రామాల ప్రజలు స్వామివారి పూజా కార్యక్రమాల్లో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించాల్సిందిగా ఆయన కోరారు.

ప్రసవాలతో పాటు ఆపరేషన్లు కూడా చేయాలి

కారంచేడు: ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రసవాలతో పాటు, కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు కూడా నిర్వహించాల్సి ఉందని పర్చూరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి, బాపట్ల జిల్లా పరిశ్రమల అధికారి ఎన్ మదన్‌మోహన్‌శెట్టి అన్నారు. గురువారం ఆయన మండలంలోని స్వర్ణ గ్రామంలో సచివాలయం–1,2లతో పాటు, స్థానిక పీహెచ్‌సీని ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన సిబ్బంది విధులు, వారి పని తీరును అడిగి తెలుసుకున్నారు. పీహెచ్‌సీలో ఏఏ రకముల సేవలు అందుతున్నాయని వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి శ్రీనివాసరావు, డాక్టర్ షాలినీ, డాక్టర్ ప్రియ, హెచ్‌ఈ మీనాకుమారి, ఎల్‌టీ శంకర్, క్షీరవర్ధిని, మల్లేశ్వరి, నాగలక్ష్మి, జోత్స్న, సిబ్బంది పాల్గొన్నారు.



రికార్డులను పరిశీలిస్తున్న ప్రత్యేకాధికారి మదన్‌మోహన్‌శెట్టి

ప్రభుత్వ స్థల పరిరక్షణ కోసం ప్రహరీ

● రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్ కృష్ణచైతన్య



శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న కృష్ణచైతన్య

అద్దంకి/బల్లికురవ: వార్డులో ప్రభుత్వ అవసరాలకు స్థలాన్ని కేటాయించి దాని పరిరక్షణ కోసం చుట్టూ ప్రహరీ నిర్మించనున్నట్లు రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య అన్నారు. ఆయన గురువారం పట్టణంలోని 20వ వార్డులోని 1.15 ఎకరాల ప్రభుత్వ స్థలానికి చుట్టూ ప్రహరీ రూ.15 లక్షల వ్యయంతో గోడ నిర్మాణానికి భూమిపూజ చేసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చైతన్య మాట్లాడుతూ కేటాయించిన స్థలం ప్రహరీ నిర్మాణంతో అన్యాక్రాంతం కాకుండా ఉంటుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సెల్ ఎస్తేరమ్మ, వైస్ చైర్మన్ దేశే పద్మేశ్, వార్డు కౌన్సిలర్ గుంజి కోటేశ్వరరావు, నాయకులు, కౌన్సిలర్లు, వార్డు ఇన్‌చార్జులు పాల్గొన్నారు.

వీరాంజనేయుడి తిరునాళ్లలో..

బుధవారం అర్ధరాత్రి మండలంలోని పెదఅంబడిపూడి గ్రామ సమీపంలోని చింతతోపులో వేంచేసి ఉన్న వీరాంజనేయస్వామి వార్షిక తిరునాళ్ల పూజా కార్యక్రమాల్లో చైతన్య పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. అనంతరం ఆలయ సన్నిధానం వద్ద వైఎస్సార్ సీపీ అభిమానులు ఏర్పాటు చేసిన భారీ ఎలక్ట్రిక్ ప్రభపై చైతన్య మాట్లాడి ఉత్తేజ పరిచారు. కార్యక్రమాల్లో బాపట్ల జిల్లా రైతు అధ్యక్షుడు, మండల కన్వీనర్ చింతల పేరయ్య, మండల ఉపాధ్యక్షుడు ఐవీ సుబ్బారెడ్డి, కెవీపాలెం సొసైటీ అధ్యక్షులు,దర్శి రామకృష్ణారావు, స్థానిక నేతలు, సర్పంచ్‌లు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

రీ సర్వేతో శాశ్వత పరిష్కారం



డ్రోన్ సర్వేను ప్రారంభిస్తున్న శాప్‌నెట్ చైర్మన్ కృష్ణచైతన్య

● రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్ కృష్ణచైతన్య

అద్దంకి: రీ సర్వేతో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి బాచిన కృష్ణ చైతన్య అన్నారు. స్థానిక ప్రకాశం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో గురువారం ఆయన జగనన్న శాశ్వత భూ హక్కు–రక్షా పథకం సర్వేను డ్రోన్ ఆపరేటింగ్ బటన్‌ను నొక్కి ప్రారంభించారు. ఈ సందర్భంగా చైతన్య మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడా ఇక మీదట హద్దు తగాదాలు, ఆన్‌లైన్ సమస్యలు, ఒకరి పేరుమీద ఉన్న పొలం మరొకరి పేరు మీద ఉండటం వంటి సమస్యలకు చెక్ పెట్టేందుకే రీ సర్వే కార్యక్రమాన్ని ప్రారంభించారని చెప్పారు. వాతావరణం అనుకూలిస్తే పట్టణ పరిధిలోని 28.89 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణాన్ని డ్రోన్ సాయంతో పది రోజుల్లో కంపెనీ బృందం పూర్తి చేస్తుందని చెప్పారు. డీజీపీఎస్ సర్వే (డిఫరెన్షియల్ గ్లోబల్ పొజిషనింగ్ సిస్టమ్) సర్వేను ఆర్ఎస్ఆర్ ఆధారంగా చేసిన తరువాత ఇంటి ఇంటి సర్వే చేస్తారని చెప్పారు. టీపీఎస్ నారాయణరావు మాట్లాడుతూ డీజీపీఎస్ సర్వే ద్వారా ఒక మ్యాప్‌ను తయారు చేసి ఇంటింటి సర్వే తరువాత, మొబైల్ టీం అంటే తహసీల్దార్, ఆర్డీవో, మున్సిపల్ అధికారులతో కలసిన సర్వే బృందం భూముల రికార్డులను సెటిల్ చేసి భూ హకుక పత్రాలను అందిస్తారన్నారు. ఈ సర్వే బృందం లీడర్లుగా మున్సిపల్ మేనేజర్ బీ శ్రీదేవి, టీపీఎస్ వ్యవహరిస్తారన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎల్ ఎస్తేరమ్మ, వైస్ చైర్మన్ దేశు పద్మేశ్, పట్టణ పార్టీ నాయకుడు కాకాని రాధాకృష్ణమూర్తి, కౌన్సిలర్లు, వార్డు ఇన్‌చార్జులు, పట్టణ నాయకుడు సందిరెడ్డి రమేశ్, మున్సిపల్ మేనేజర్ శ్రీదేవి, టీపీఎస్ నారాయణరావు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, సర్వే సిబ్బంది పాల్గొన్నారు.

మందుబాబులకు జరిమానా

చీరాల రూరల్: మద్యం సేవించి ద్విచక్రవాహనాలను నడుపుతున్న టూ టౌన్ పోలీసు స్టేషన్ పరిధిలోని నలుగురు మందు బాబులకు చీరాల కోర్టు సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ నరహరి శ్రీనివాసరావు గురువారం ఒక్కొక్కరికి రూ. 5 వేల చొప్పున రూ. 20 వేల జరిమానాలు విధించి తీర్పు చెప్పారు. అలానే మద్యం తాగి రోడ్లపై ఇబ్బందులకు గురిచేస్తున్న నలుగురికి ఒక్కొక్కరికి జరిమానా విధించారు. మద్యం తాగి వాహనాలు నడపరాదని, ప్రమాదాలకు గురైతే కుటుంబాలు అంధకారంగా మారతాయని న్యాయమూర్తి హెచ్చరించారు.

యోధురాలు భాగ్యమ్మ సేవలు గొప్పవి

చీరాల రూరల్: స్వాతంత్య్ర సమర యోధులు మాదిగాని వెంకటేశ్వర్లు సతీమణి స్వాతంత్య్ర సమర యోధురాలు మాదిగాని భాగ్యమ్మ 14 వర్ధంతి కార్యక్రమాన్ని గురువారం మండలంలోని రామకృష్ణాపురంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా నాయకులు ఆమె చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. స్వాతంత్రోద్యమ సమయంలో వారు చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ఆమె తనయుడు వైఎస్సార్ సీపీ నాయకుడు, ఎస్‌డీఎఫ్ సోషల్ డెమొక్రటిక్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షుడు మాదిగాని గురునాథం మాట్లాడారు. రాజధాని అమరావతిలోని తాళ్లాయపాలెం జంక్షన్‌లో టెంట్లువేసి బహుజనులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని సంవత్సరాలు తరబడి పోరాడుతున్నామని చెప్పారు. సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఈ రాష్ట్రం అభివృద్ధి దిశగా దూసుకుపోతుందని చెప్పారు. కార్యక్రమంలో మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షుడు మండా సత్యం, ఏకలవ్య విద్యా సంస్థల సూపరింటెండెంట్ పూలి నిరంజన్, పసుపులేటి కోటేశ్వరరావు, పొగర్త ఆంజనేయులు, కత్తుల ముసలయ్య, శ్యామ్, బేర్ ప్రదీప్, రామనాథం, సుబ్బారావు పాల్గొన్నారు.

ఎంఈవో అవినీతిపై ఆర్జేడీకి ఫిర్యాదు



ఆర్జేడీకి ఫిర్యాదు చేస్తున్న ఎమ్మెల్సీ, యూటీఎఫ్ నేతలు

బల్లికురవ: మండల విద్యాశాఖాధికారి రెండేళ్లుగా ఉపాధ్యాయులను వేధిస్తూ అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్నారని యూటీఎఫ్ జిల్లా, మండల నాయకులు ఎమ్మెల్సీ లక్ష్మణరావుతో కలిసి గురువారం ఆర్జేడీ వీఎస్ సుబ్బారావుకు ఫిర్యాదు చేశారు. ఉపాధ్యాయులకు 12 సంవత్సరాలు, నాలుగేళ్ల స్కేలు పెంపుదల, చైల్డ్ కేర్ బిల్లులు, మెడికల్ బిల్లులు, మంజూరు చేయటంలో తాత్సారం చేస్తున్నారని ఫిర్యాదుతో వివరించారు. ఆర్జేడీని కలిసిన వారిలో బాపట్ల, బల్లికురవ మండలాల యూటీఎఫ్ నేతలు వినయ్, శ్రీనివాసరావు, వెంకటేశ్వరరెడ్డి, చంటి శ్రీనివాసరెడ్డి తదితరులు ఉన్నారు.

ఇంటర్ ఫలితాల్లో డ్రీమ్జ్ విజయకేతనం







పెంటేల అవినాష్ కే లక్ష్మిరమ్యశ్రీ ఎం మేఘన

చినగంజాం: ఇంటర్ పరీక్ష ఫలితాల్లో ఇంకొల్లు డ్రీమ్జ్ జూనియర్ కాలేజీ విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. కాలేజీలో జూనియర్, సీనియర్ ఇంటర్ పరీక్ష ఫలితాలలో తమ కాలేజీ విద్యార్థులు మంచి ప్రతిభ కనబరచారని కాలేజీ చైర్మన్ పీ రాధాకృష్ణ, కరస్పాండెంట్‌లు పీ సతీష్ చంద్రలు తెలిపారు. సీనియర్ ఇంటర్‌లో పెంటేల అవినాష్, కొణిజేటి లక్ష్మి రమ్యశ్రీ,మందారపు మేఘన, మందారపు అనిల్, పులి మౌనిక, తెలగంశెట్టి కాత్యాయని, వేణు వర్ధన్‌రెడ్డిలు 980 మార్కులకుపైగా సాధించినట్లు తెలిపారు. జూనియర్ ఇంటర్‌లో ఎంపీసీలో 450 మార్కులకు పైగా 12 మంది, 400 మార్కులకు పైగా 37 మంది విద్యార్థులు సాధించారు. జూనియర్ బైపీసీలో 420 మార్కులు ఇద్దరు విద్యార్థులు సాధించగా, 400 మార్కులకు పైగా నలుగురు, సీనియర్ ఎంపీసీ 950 మార్కులకు పైగా 10 మంది, 900 మార్కులకు పైగా 16 మంది, సీనియర్ బైపీసీలో 950 మార్కులు పైగా ముగ్గరు విద్యార్థులు, 900 మార్కులుకు పైగా ఏడుగురు విద్యార్థులు సాధించారు.

ఉచిత కోచింగ్ సద్వినియోగం చేసుకోవాలి



మెటీరియల్ అందిస్తున్న సెక్రటరీ రామకృష్ణారావు

వేటపాలెం: పాలిటెక్నిక్ ఎంట్రన్స్ కోసం ఉచితంగా అందిస్తున్న కోచింగ్‌ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సెయింట్ ఆన్స్ కాలేజ్ సెక్రటరీ వనమా రామకృష్ణరావు సూచించారు. స్థానిక సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీలో పాలిటెక్నిక్ ఎంట్రన్స్ కోచింగ్ విద్యార్థులకు ఉచితంగా మెటిరియల్ గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఎం వేణుగోపాలరావు మాట్లాడుతూ ఏప్రిల్ 5వ తేదీ వరకు కోచింగ్ ఇవ్వనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కే విజయభాస్కరెడ్డి పాల్గొన్నారు.

కాలువలోకి దూసుకెళ్లిన కారు



కారును పరిశీలిస్తున్న ఎస్సై శ్రీనివాసరావు

కారంచేడు: అతివేగంగా వస్తున్న కారు అదుపుతప్పి రొంపేరు కాలువలోకి దూసుకుపోయింది. ఈఘటన గురువారం కారంచేడు–చీరాల గ్రామాల మధ్యన చోటుచేసుకుంది. కారంచేడు ఎస్సై బీ శ్రీనివాసరావు అందించిన సమాచారం మేరకు.. చిలకలూరిపేటకు చెందిన వ్యక్తులు చీరాలకు కారులో వస్తుండగా వాడరేవు–పిడుగురాళ్ల ప్రధాన రహదారిలో కారంచేడు–చీరాల గ్రామాల మధ్యన రొంపేరు కుడి కాలువపై నిర్మించిన పెదచప్టాలు వంతెన వద్ద మలుపులో అదుపుతప్పింది. కారు వేగంగా ఉండటంలో మలుపులో అదుపుతప్పిన కారు నేరుగా కాలువలోకి దూసుకుపోయింది. ఇటీవల కురిసిన వర్షాల కారణంగా కాలువలో కొద్దిగా నీరు ఉండి బురదగా ఉంది. దీంతో కారు సగానికి పైగా బురదలో కూరుకుపోయింది. కాలువలో బురద ఎక్కువగా ఉండటంతో కారులో ఉన్న వారికి ఎలాంటి ప్రమాదం జరగలేదు. స్థానికులు, పోలీసులు వచ్చి కారు అద్దాలు పగులగొట్టి కారులో ప్రయాణిస్తున్న వారిని క్షేమంగా బయటకు తీశారు. అనంతరం ఘటనకు సంబంధించి వివరాలు సేకరించినట్లు ఎస్సై తెలిపారు.

బీబీహెచ్ కళాశాల విద్యార్థుల ప్రతిభ

వేటపాలెం: స్థానిక బండ్ల బాపయ్య హిందూ జూనియర్ కళాశాల్లో ఇంటర్మీడి యెట్ పరీక్ష ఫలితాల్లో 65 శాతం మంది ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపాల్ పి బాలసుబ్రహ్మణ్యం గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సీనియర్ ఇంటర్‌లో ఎంపీసీలో ఎం భవ్యసాయి సుజీత 965 మార్కులు సాధించి ప్రతిభ కనబరిచింది. జూనియర్ ఇంటర్ ఎంపీసీలో పి. ప్రవల్లిక 470కిగాను 457 మార్కులు సాధించినట్లు తెలిపారు.

సకాలంలో పెన్షన్లు విడుదల చేయాలి

చీరాల టౌన్: ప్రభుత్వ శాఖల్లో 30 ఏళ్లపాటు విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ చేసిన విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగులకు ప్రభుత్వం సకాలంలో పెన్షన్లు విడుదల చేయాలని ఏపీజేఏసీ జిల్లా చైర్మన్ సీహెచ్.సురేష్‌బాబు డిమాండ్ చేశారు. ఏపీజేఏసీ ఉద్యమ కార్యాచరణలో భాగంగా గురువారం పట్టణంలో పదవీ విరమణ చేసిన విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగుల నివాసాల్లో ఏపీజేఏసీ నేతలు సందర్శించారు. కార్యక్రమంలో విశ్రాంత తహసీల్దార్ బిట్రా శ్రీనివాసరావు, వీఆర్వోల సంఘం నేతలు పాల్గొన్నారు.

ఘనంగా భూలోకమ్మ అమ్మవారి తిరునాళ్లు



అలంకరణంలో అమ్మవారు

మేదరమెట్ల: కొరిశపాడు మండలంలోని పమిడిపాడు గ్రామంలో వేంచేసి ఉన్న మహాలక్ష్మమ్మ, భూలోకమ్మ అమ్మవారి తిరునాళ్లు గురువారం వైభవంగా ప్రారంభం అయ్యాయి. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ కొన్ని వందల ఏళ్ల క్రితం గ్రామదేవతలుగా కొలువైన అమ్మవార్ల తిరునాళ్లు వైశాఖ శుద్ధ పౌర్ణమి రోజున పాల పొంగళ్ల నివేదిస్తారని తెలిపారు. ఇందులో భాగంగా తొమ్మిది రోజులపాటు కుంకుమ పూజ ధూప దీప నైవేద్యాలు ఎంతో వైభవంగా నిర్వహిస్తారని, అమ్మవార్ల పుట్టినిళ్లయిన నూజెండ్లపల్లి గ్రామం నుంచి పసుపు కుంకుమతో మొదటి రోజు పూజ కార్యక్రమం ప్రారంభించారని చెప్పారు.